వర్నిలో ఉచిత మెగా వైద్యశిబిరం

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వర్ని (రుద్రూర్),జనవరి 8 : వర్ని మండలకేంద్రంలోని సీసీడీలో మాదాల చారిటబుల్ ట్రస్ట్, హెల్త్ స్కాలర్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ని ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లు, మందులు అందజేసినట్లు డాక్టర్ కృష్ణప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జమిరెడ్డి, సీసీడీ మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్, సభ్యులు పీఆర్. సుబ్బారావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎన్‌వీవీ కోటేశ్వరరావు, ఎన్.సాయిబాబు, శివనారాయణ, నగేశ్, మాధవి, విఠల్, శ్రీలత, కనకరాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి, జనవరి 8 : ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను పీడీఎస్‌యూ టీయూ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధానకార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ తెలిపారు. ఇందుకు సంబంధించి పోస్టర్లను ఆయన బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అక్షయ్, రాకేశ్, బిందు, ప్రవీణ్, నరేశ్, హుస్సేన్, సాయికిరణ్, ఆకాశ్, భీమేశ్, రాజేందర్, సరిత, భావని, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

రుద్రూర్, జనవరి 8 : బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ తారాబాయికి బీజేపీ మోర్చా నాయకులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీ డిక్లరేషన్ అమలుచేయాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ కోరారు.

మెడికవర్ దవాఖానలో అత్యంత క్లిష్టమైన గుండె ఆపరేషన్

వివరాలను వెల్లడిస్తున్న దవాఖాన వైద్యులు

ఖలీల్‌వాడి, జనవరి 8 : జిల్లాకేంద్రంలోని మెడికవర్ దవాఖానలో అత్యంత క్లిష్టమైన గుండె ఆపరేషన్ పూర్తిచేసినట్లు వైద్యులు తెలిపారు. ఇందుకుసంబంధించిన వివరాలను వైద్యులు బుధవారం సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. 16 ఏండ్ల క్రితం ఓపెన్ హార్ట్, బైపాస్ సర్జరీ అయిన భీమ్‌గల్ మండలం బెజ్జోరా గ్రామానికి చెందిన గంగారాం (60) డిసెంబర్ 6న ఛాతి నొప్పి, దమ్ము రావడంతో మెడికవర్ దవాఖానకు వెళ్లాడు. డాక్టర్ రవికిరణ్ ఎంజియోగ్రామ్ చేసి, గతంలో చేసిన ఆపరేషన్ వద్ద మళ్లీ ఇబ్బంది వచ్చిందని గుర్తించారు. మళ్లీ అలాంటి ఆపరేషన్ చేయాలని కార్డియోతోరాసిక్ సర్జన్ డాక్టర్ అవీన్ సనర్ తెలిపారు. డాక్టర్ అవీన్ సనర్.. పేషెంట్ బంధువులకు ఆపరేషన్ రిస్క్ గురించి వివరించి, ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. ఆపరేషన్ జరిగిన ఆరు రోజుల తర్వాత డిశ్చార్జి చేసినట్లు వైద్యులు తెలిపారు. సమావేశంలో సెంటర్ హెడ్ స్వామి, డాక్టర్ యజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలతో అప్రమత్తంగా ఉండాలి

సైబర్ విభాగం ఏసీపీ వెంకటేశ్వర్‌రావు

కలెక్టరేట్‌లో అవగాహన కల్పిస్తున్న సైబర్ విభాగం ఏసీపీ వెంకటేశ్వర్‌రావు

కమ్మర్‌పల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సైఅనిల్‌రెడ్డి

కంఠేశ్వర్, జనవరి 8 : సైబర్‌నేరాలతో అప్రమత్తంగా ఉండాలని సైబర్ విభాగం ఏసీపీ వెంకటేశ్వర్‌రావు సూచించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఇటీవల చోటు చేసుకున్న సైబర్‌మోసాలను ఉదహరిస్తూ, మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసాలబారిన పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో సాయాగౌడ్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రుద్రూర్ ఎస్సై సాయన్న ప్రజలకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు.

పలు మండలాల్లో...

సిరికొండ/ మోర్తాడ్/వేల్పూర్, జనవరి 8 : సిరికొండ జడ్పీహెచ్‌ఎస్‌లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల ద్వారా కలిగే అనర్థాలపై ఎస్సై రామ్ అవగాహన కల్పించారు. కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎస్సై అనిల్ రెడ్డి, మోర్తాడ్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎస్సై విక్రమ్ సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, హెచ్‌ఎం సాయన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేల్పూర్‌లో ఎస్సై సంజీవ్ అవగాహన కల్పించారు.

పాఠశాలల తనిఖీ

ధర్పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న తహసీల్దార్ మాలతి

ధర్పల్లి/ రుద్రూర్/ మోర్తాడ్, జనవరి 8 : ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను తహసీల్దార్ మాలతి బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించారు. అనంతరం మండల కేంద్రంలోని దివ్యాంగ చిన్నారులు చదువుకునే శుభోదయం పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల కోసం తయారుచేసిన పౌష్టికాహారాన్ని పరిశీలించారు. దివ్యాంగ విద్యార్థులతో కాసేపు ఆప్యాయంగా మాట్లాడారు. రుద్రూర్ మండలంలోని రాణంపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ తారాబాయి, ఎంపీడీవో సురేశ్‌బాబు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్ మండలంలో రోజుకో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి మధ్యాహ్నభోజనాన్ని తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉప్లూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

మాణిక్‌భవన్ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న అధికారులు, ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద..

వినాయక్‌నగర్/ ఇందల్వాయి/ ఖలీల్‌వాడి, జనవరి 8 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. నగరంలోని శివాజీనగర్‌లో ఉన్న మాణిక్‌భవన్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై ఎంవీఐ కిరణ్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీటీవో ఉమా మహేశ్వర్, ట్రాఫిక్ సీఐ ప్రసాద్, పాఠశాల అధ్యక్షుడు ధన్‌పాల్ శ్రీనివాస్, సెక్రటరీ ఇంగు ప్రసాద్, సత్యప్రసాద్, సతీశ్, హెచ్‌ఎం బుచ్చయ్య, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని టోల్ ప్లాజా వద్ద మేనేజర్ జలపతిరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ దుర్గాప్రమీల వాహనదారులకు ట్రాఫిక్‌నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు, అజయ్ కుమార్‌రెడ్డి, కిరణ్ కుమార్, వివేకానందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో జిల్లాకేంద్రంలోని డిపో–1లో ఆర్టీసీ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎం జ్యోత్స్న, సిబ్బంది సరస్వతి, ఆనంద్, సాయన్న, ఆంజనేయులు, రాజేశ్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- వీసీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, జనవరి 8 : మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్‌ప్లాంట్లు నెలకొల్పి వెయ్యి మెగావాట్ల విద్యుదుత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇంధన శాఖ, గ్రామీణాభివృద్ధిశాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారైందని తెలిపారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్‌కుమార్ సుల్తానియా, లోకేశ్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తదితర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మాట్లాడారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్‌ప్లాంట్ల ఏర్పాటు కోసం రుణాలను అందజేయడంతో పాటు అందుబాటులో ఉన్న స్థలాలు, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. వీసీలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీవో సాయాగౌడ్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి నాగోరావు పాల్గొన్నారు.

నేడు మైనార్టీ కమిషన్ చైర్మన్ రాక

కంఠేశ్వర్, జనవరి 8 : రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ నేడు (గురువారం) జిల్లా పర్యటనకు రానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉదయం 10 గంటలకు జిల్లా అధికారులతో సమావేశమవుతారని, మధ్యాహ్నం 2 గంటల వరకు మైనార్టీ వర్గాల నుంచి విజ్ఞాపనలు స్వీకరిస్తారని అధికారులు తెలిపారు.

అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తుకారాం రాథోడ్

ధర్పల్లి, జనవరి 8 : మండలంలోని సల్లగరిగె గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తులకు అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఇందల్వాయి డిప్యూటీ రేంజ్ అధికారి తుకారాం రాథోడ్ అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అడవుల సంరక్షణపై ఇండ్ల వద్ద ఉండే వారికి వివరించాలని సూచించారు. అటవీ శాఖ సిబ్బంది వినయ్, ఖాదీర్, బీట్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ఆ కళాశాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి’

ఖలీల్‌వాడి, జనవరి 8 : రెసిడెన్షియల్ భవనంలో ప్రైవేట్ కళాశాలను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐపీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, టీజీవీపీ, టీవీయూవీ, జీవీఎస్, ఏఐఎస్‌బీ సంఘాల ఆధ్వర్యంలో డీఐఈవో రవికుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐపీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్ మాట్లాడుతూ.. ఓ ప్రైవేట్ కళాశాల అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వకముందే డిస్కౌంట్ల పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తున్నదని, తప్పుడు ర్యాంకులతో కరపత్రాలను పంపిణీ చేస్తూ విద్యార్థుల తల్లీదండ్రులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. సుభాష్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న పిల్లర్లనే బిల్డింగ్ పూర్తయిందంటూ, ప్రస్తుతం అడ్మిషన్ తీసుకుంటే రూ. 10 వేల డిస్కౌంట్ అంటూ ప్రచారం చేస్తున్న కళాశాల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ‘ఖేల్ ఉత్సవ్’

డిచ్‌పల్లి, జనవరి 8 : యువజన దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ టీయూ శాఖ ఆధ్వర్యంలో టీయూలో నిర్వహిస్తున్న ఖేల్ ఉత్సవ్ పోటీలు కొనసాగుతున్నాయి. బుధవారం మూడో రోజు వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, ఇందూరు విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయకార్యవర్గ, కార్య సమితి సభ్యులు బి.శివ, అమృతాచారి, యూనివర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్, నాయకులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన స్థలం పరిశీలన

కోటగిరి (పోతంగల్), జనవరి 8 : మండలకేంద్రంలో ఇరిగేషన్ స్థలం కబ్జాకు గురైందని సీపీఐ నాయకులు ఆందోళన చేపట్టి, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డీఈ భూమన్న కబ్జాకు గురైన స్థలాన్ని బుధవారం పరిశీలించారు. కబ్జా చేసిన స్థలాన్ని ఖాళీ చేయాలని కబ్జాదారులను ఆదేశించారు. కెనాల్ నుంచి 33 ఫీట్లలోపు ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దని అన్నారు. స్థలానికి సర్వే చేసి, కబ్జాలకు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ గంగాధర్, ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

అల్లమాప్రభు ఆలయంలో మరమ్మతులు ప్రారంభం

చందూర్, జనవరి 8 : మండలకేంద్రంలోని అల్లమాప్రభు శివాలయంలోని ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మరమ్మతు, అభివృద్ధి పనులు బుధవారం ప్రారంభించారు. ఈనెలాఖరు ఉత్సవాల నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మరికొన్ని మరమ్మతులు చేయించేందుకు దాతలు సహకరించాలని కోరారు. ప్రతిఏడాది జాతర, కుస్తీపోటీలు, అగ్నిగుండం తదితర కార్యక్రమాలు ఆలయంలో ఘనంగా నిర్వహిస్తారు.

నేడు పసుపు రైతులతో ముఖాముఖి

మోర్తాడ్, జనవరి 8: కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన కేంద్రంలో గురువారం పసుపు రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పసుపు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మహేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, రైతుకమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, రైతుసంక్షేమ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ రాజిరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటలకు రైతులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

మొబైల్ ఫోన్ల అప్పగింత

శక్కర్‌నగర్, జనవరి 8: బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి చోరీకి గురైన, పోయిన సెల్‌ఫోన్లను గుర్తించి వాటిని బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో యజమానులకు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అప్పగించారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. 11 సెల్‌ఫోన్లను యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు

శక్కర్‌నగర్, జనవరి 8: మద్యంతాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ బుధవారం బోధన్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శేషతల్ప శాయి తీర్పు చెప్పారు. వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుబడిన సదరు వ్యక్తిని న్యాయస్థానంలో హాజరుపర్చగా, విచారణ అనంతరం జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Branch Nizamabad - I Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Tharla Shylaja @ Kumari Dr.Tharla Shylaja D/o Tharla Hari Babu, Aged 39 Yrs, Occ:Business, R/o H.No.5-4-201/4,Pochammagally, Nizamabad mortgage of the schedule referred property of **Tharla Shylaja @ Kumari Dr.Tharla Shylaja & Nandi Sheela Rani** (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature mayput forth their claims before me within 7 days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY – A

(Tharla Shylaja @ Kumari Dr.Tharla Shylaja)

That the Open Plot No.14 being Part of land comprised in Survey Nos.605/అ & 606/అ of Suddapally Village shivar, admeasuring 202.22 Sq.Yards or 169.07 Sq.Mtrs situated at Suddapally Village, Mandal:Dichpally, District Nizamabad within the Gram Panchayat limits of Suddapally Village, Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist

Bounded as below :North : 33'-0" Wide Road,**South** : Plot No.15,**East** : Plot No.19,**West** : 33'-0" Wide Road

SCHEDULE PROPERTY – B

(Nandi Sheela Rani)

That the Open Plot No.15 being Part of land comprised in Survey Nos.605/అ & 606/అ of Suddapally Village shivar, admeasuring 202.22 Sq.Yards or 169.07 Sq.Mtrs situated at Suddapally Village, Mandal:Dichpally, District Nizamabad within the Gram Panchayat limits of Suddapally Village, Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist

Bounded as below : North : Plot No.14 ,**South** : 33'-0" Wide Road,**East** : Plot No.20,**West** : 33'-0" Wide Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

ఘనంగా ‘లయన్స్ సేవా ఉత్సవ్’

- వారం రోజులపాటు క్రీడా, ప్రతిభా పోటీల నిర్వహణ
- ముగింపు ఉత్సవంలో పాల్గొన్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

మాట్లాడుతున్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్, జనవరి 8: లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సేవా ఆధ్వర్యంలో వారం రోజులపాటు బోధన్ డివిజన్‌లో నిర్వహించిన ‘లయన్స్ సేవా ఉత్సవ్’ కార్యక్రమం బుధవారం సాయంత్రం ఘనంగా ముగిసింది. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జూనియర్ కాలేజీ)లో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ‘లయన్స్ సేవా ఉత్సవ్’లో భాగంగా డివిజన్‌లోని పోతంగల్, కోటగిరి, పెంటాకుర్దు జడ్పీహెచ్‌ఎస్‌ల్లోనూ, పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోనూ బాలబాలికలకు వేర్వేరుగా క్రీడా పోటీలు, సాంస్కృతిక, ప్రతిభా పోటీలను నిర్వహించారు. ఈ టాలెంట్ వీక్ విజేతలకు ముగింపు ఉత్సవంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో మెడల్స్‌ను, సర్టిఫికెట్లను అందించారు. అంతకుముందు ఆయన విద్యార్థుల డ్రాయింగ్స్, పెయింటింగ్స్‌తో కూడిన ‘చిత్రకళ ప్రదర్శన’ను ప్రారంభించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో లయన్స్ క్లబ్‌లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా లయన్స్ క్లబ్‌లు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. టాలెంట్ వీక్ ముగింపు సభకు లయన్స్ క్లబ్ బోధన్ సేవా అధ్యక్షుడు ఎం.బాలగంగాధర్‌రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.రవికిరణ్, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.రాజేశ్వర్‌రావు, క్లబ్ కార్యదర్శి పి.పాపారావు, కోశాధికారి పాండురంగారావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆదినారాయణ, వెంకటేశం, సత్యనారాయణ, సాంబశివరావు, నగేశ్ బాబు, కృష్ణ, ఫణికుమార్, స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం తనిఖీ

వివరాలు తెలుసుకుంటున్న లీగల్‌సర్వీస్ అథారిటీ ప్రతినిధులు

శక్కర్‌నగర్, జనవరి 8: బోధన్ పట్టణంలోని భవిత కేంద్రాన్ని బుధవారం లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు సందర్శించారు. విద్యార్థుల పురోగతి, వారికి అందిస్తున్న సౌకర్యాలతోపాటు, విద్యాబోధన, వైద్య సేవలు తదితర అంశాలను పరిశీలించారు. నిత్యం పిల్లల పురోగతి, పోషణ, ఇతర పిల్లలతో వారి ప్రవర్తన పై ఆరా తీశారు. కార్యక్రమంలో న్యాయవాది కల్యాణి, పారాలీగల్ వలంటీర్ టి.పద్మాసింగ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్, జనవరి8: రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ గురువారం నిర్వహించనున్న డిమాండ్స్ డేను విజయవంతం చేయాలని ఏఐయూకేఎస్ నాయకులు కిషన్, మాచర్ల రాజన్న అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిమాండ్స్ డేలో భాగంగా అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు.

సంత్‌సేవాలాల్, జగదాంబ ఆలయాల్లో చోరీ

ఎడపల్లి, జనవరి 8: మండలంలోని ఒడ్డెపల్లి గ్రామంలో సంత్‌సేవాలాల్, జగదాంబ ఆలయాల్లో బుధవారం చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయ పూజారి శంకర్ పూజ నిమిత్తం ఆలయానికి వెళ్లాడు. గర్భగుడి తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించాడు. అమ్మవారి మెడలోని మూడు తులాల బంగారు గొలుసు, సంత్‌సేవాలాల్ గర్భగుడిలో తల్వార్ చోరీకి గురైనట్లు గుర్తించి ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్, సభ్యులు సంతోష్, సరిదాస్‌కు సమాచారం అందించాడు. ఆలయ కమిటీ సభ్యులు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

మాక్లూర్ సొసైటీని నాలుగు భాగాలు చేయాలి

మాక్లూర్, జనవరి8: మాక్లూర్ సొసైటీని నాలుగు సొసైటీలుగా విభజించాలని కోరుతూ సంఘ డైరెక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు చైర్మన్ బూరోల్ల అశోక్ తెలిపారు. ఈ విషయాన్ని సీఎం, వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి మాదాపూర్‌లో బుధవారం తీర్మాన పత్రాన్ని అందజేశారు. చైర్మన్ అశోక్ మాట్లాడుతూ మాక్లూర్ సొసైటీ జిల్లాలోనే అతి పెద్దదని అన్నారు. పెద్ద సొసైటీ కావడంతో రైతులకు ఇబ్బందిగా ఉందని అన్నారు. గతంలో మాక్లూర్ సొసైటీలో విలీనం చేసిన కల్లడితో పాటు, నూతనంగా గొట్టుముక్కల, చిక్లీ గ్రామాల్లో సొసైటీలను ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గుండారం శేఖర్, మాజీ చైర్మన్ దయాకర్‌రావు, 10 మంది డైరెక్టర్లు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

బాల్కొండ, జనవరి 8: ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం మండల కేంద్రంలోని పాండురంగ పంక్షన్‌హాల్‌లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఉంగరాల రాజేశ్వర్ మాదిగ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఎమ్మెస్పీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, కనక ప్రమోద్ మాదిగ, తెడ్డు గంగారాం మాదిగ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న వెయ్యి గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశామని, మండలంలోని ప్రతి గ్రామం నుంచి వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు సత్తెక్క, యమున, సుధా, రాజేశ్, భూమయ్య, ప్రదీప్, శ్రీదీప్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థినుల ఎంపిక

నందిపేట్/మాక్లూర్, జనవరి8: మండలంలోని గుత్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఐశ్వర్య రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీడీ కవిత తెలిపారు. ఈనెల 9,10,11 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించనున్న 57వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొంటుందన్నారు. విద్యార్థినిని హెచ్‌ఎం ద్రుపతి కుమార్, పీడీ కవిత, ఉపాధ్యాయులు బుధవారం పాఠశాలలో అభినందించారు. నందిపేట్‌లోని శ్రీ గీతా కాన్వెంట్ హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని మండాజీ నిహారిక రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైంది. తల్వేదకు చెందిన నిహారిక గతంలో పలు జాతీయ, రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్నది.

కొనసాగుతున్న నీటివిడుదల

మోర్తాడ్, జనవరి 8: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి పంటలకు వివిధ కాలువల ద్వారా నీటివిడుదల కొనసాగుతున్నది. బుధవారం కాకతీయకాలువకు 4000 క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 250, అలీసాగర్ ఎత్తిపోతలకు 463,, గుత్ప ఎత్తిపోతలకు 270,, సరస్వతీ కాలువకు 700, వరదకాలువకు 5వేల క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు(80.5టీఎంసీలు) కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1087.50 అడుగులు(68.064టీఎంసీలు) నీటినిల్వ ఉన్నది.

చైన్ స్నాచింగ్ నిందితుడి అరెస్టు

- 24 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

వివరాలను వెల్లడిస్తున్న నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్

నవీపేట, జనవరి 8: మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన కేసులో నిందితుడిని 24 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారు. వివరాలను నవీపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం రాత్రి నిజామాబాద్ నార్త్‌రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్‌తో కలిసి వెల్లడించారు. మండలంలోని నందిగామ గ్రామంలో ఇందూరు గంగామణి ఈనెల 7న రాత్రి స్వాధ్యాయ కార్యక్రమానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చింది. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన నిందితుడు మాడవి గంగాధర్ బైక్‌పై నందిగామకు వచ్చి గంగామణి ఇంటి వద్ద చోరీ చేసేందుకు కాపుకాస్తున్నాడు. గంగామణి ఫోన్‌లో మాట్లాడుతుండగా నిందితుడు ఆమె ఫోన్‌పై గట్టిగా కొట్టడంతో అది కింద పడింది. సెల్‌ఫోన్‌ను తీసుకునేందుకు మహిళ కిందికి వంగడంతో నిందితుడు గంగామణి మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసుతోపాటు రెండు సెల్‌ఫోన్లను ఎత్తుకొని పారిపోయాడు. బాధితురాలి భర్త గంగాధర్ అదే రోజు రాత్రి నవీపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో నార్త్ రూరల్ సీఐ క్రైమ్ పార్టీని స్థానిక ఎస్సై వినయ్‌ని రంగంలోకి దింపారు. ప్రత్యేక టెక్నాలజీ, సీసీ పుటేజీల ద్వారా నిందితుడిని గుర్తించి మండల కేంద్రంలో శివాజీ చౌక్ వద్ద పట్టుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసుతో పాటు రెండు సెల్‌ఫోన్లు, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్టు చేసిన ఎస్సైతోపాటు క్రైమ్ టీంను ఉన్నతాధికారులు అభినందించినట్లు సీఐ పేర్కొన్నారు.

హత్యాయత్నం కేసులో గంగాధర్ నిందితుడు

బంగారు గొలుసు దొంగతనం కేసులో పట్టుబడిన నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన మాడం గంగాధర్ ఒకరి హత్య యత్నం కేసులో నిందితుడని సీఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్ పేర్కొన్నారు. నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరిని హత్య చేసేందుకు రూ.లక్ష సుపారీ తీసుకున్నాడని, ఆ కేసు 2022 అక్టోబర్‌లో నమోదైందని పేర్కొన్నారు. అప్పటి నుంచి నిందితుడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు.

ప్రభుత్వ బాలికల కళాశాల తనిఖీ

మొక్క నాటుతున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి

ఆర్మూర్‌టౌన్, జనవరి8: పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి తిరుమలపూడి రవికుమార్ సందర్శించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదుకోవాలన్నారు. పరీక్షల్లో మెరిట్ సాధించాలని సూచించారు. అనంతరం కళాశాల గదులు పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. అధ్యాపకులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నుస్రత్ జహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

పతకాలు, ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

మోర్తాడ్, జనవరి 8: ముంబై వారు నిర్వహించిన రంగోత్సవ్ సెలబ్రేషన్స్ పోటీల్లో మోర్తాడ్ బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. దీంతో వారికి బుధవారం బాలికల ఉన్నతపాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం అశోక్ పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులను హెచ్‌ఎంతోపాటు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలరాజు, ఆర్ట్ టీచర్ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.